కనుమరుగైన ఉత్తరాలు..

- మూలనపడ్డ ఆత్మీయ సంబంధాల పల్లకీ
- నూతన పరిజ్ఞానంతో పోస్టుబాక్స్ డీలా

పెద్దవంగర: రెండు దశాబ్దాల కిందటి వరకు ఉత్తర, ప్రత్యుత్తరాలే ప్రధానంగా ఉండేవి. క్షేమ సమాచారంతో పాటు ముఖ్యమైన వార్తలను కూడా ఇవి ఒకరి నుంచి మరొకరికి చేరవేసేవి. ఇంటి నుంచి కూతురు లేదా కొడుకు ఉన్నత చదువుల కోసం పట్టణాలకు వెళ్తే.. ఇంటికి వచ్చిన చుట్టాలు తిరిగి వెళ్లే క్రమంలో వెళ్లి వస్తా అంటూ చెప్పడంతోనే వెళ్లిరా నాయనా..వెళ్లగానే ఉత్తరం రాయి అంటూ సమాధానం వచ్చేది. వెళ్లిన వారం వరకు ఉత్తరం కోసం ఎదురు చూపులు.. ఇలా సాగేవి నాటి రోజులు

పోస్టు అనగానే..

ఇంటికి పోస్టుమెన్ వచ్చి పోస్టు అనగానే ఇంట్లో ఏ పనిలో ఉన్నా చటుక్కున లేచి ఉత్తరాలు అందుకునేవారు. ఆత్రుతతో చింపి చదివేవారు. 'ప్రియమైన అమ్మనాన్నలకు నమస్కరించి వ్రాయునది' అని పేర్కొంటూ రాసిన వ్యాఖ్యలు చదవగానే వారి మనస్సు మరింత ఆనందంతో ఉప్పొంగేది. కొడుకు, కూతురు, బంధువుల చేతిరాతను చూసి ఎంతో ఉద్వేగానికి లోనయ్యేవారు. వచ్చిన ఉత్తరాలన్నీ ఇంటి సూరులోని ఇనుప చువ్వకు గుచ్చి నిల్వ చేసేవారు. రహస్య చిరునామాల కేరాఫ్‌గా.. ప్రియుల మధ్య రహస్య సంభాషణలకు కూడా ఉత్తరాలు సాక్షిగా నిలిచేవి. హస్టళ్లో, కాలేజీల్లో ఆవరణలో సైతం లెటర్ బాక్స్‌లు ఏర్పాటు చేసేవారు. ఒకరి ఉత్తరాలు మరొకరు చదివి స్నేహితులను ఆట పట్టించేవారు.



పోస్టుకార్డు



ఇన్‌లాండ్ లెటర్

ప్రతి గ్రామంలో పోస్టుబాక్సులు..

సుమారు రెండు దశాబ్దాల క్రితం ప్రతి గ్రామంలోని ఎర్రటి పోస్టుబాక్సు ఏర్పాటు చేసి ఉండేది. ప్రధానంగా పోస్టుకార్డు, ఇన్‌లాండ్ లెటర్లు వ్రాసి అందులో వేసేవారు. మధ్యాహ్నం వరకు పోస్ట్‌మెన్ వాటిని తీసి చిరునామా ఆధారంగా వాటిని విభజించి టప్పాకట్టి బస్సుల్లో పంపించేవారు. ఉత్తరాలతో పాటు మనియార్డర్, టెలిగ్రాముల సేవలు ఉండేవి.

స్మార్ట్‌ఫోన్ వైపు అడుగులు

ప్రస్తుత ఆధునిక యుగంలో సెల్‌ఫోన్ రంగ ప్రవేశం చేయడంతో పోస్టుకార్డులు, ఇన్‌లాండ్ లెటర్లు కాలక్రమంగా కనుమరుగవుతున్నాయి. ఇప్పుడైతే స్మార్ట్ ఫోన్‌లో అన్ని విషయాలను సూచుకుంటున్నారు. వాట్సప్, ట్విట్టర్, మెసేజ్, ఫేస్‌బుక్, ఫోన్‌కాల్స్, వీడియో కాల్స్ ఇలా పలురకాల స్మార్ట్‌ఫోన్‌లతో ఖండాంతరాలు దాటిన వారితో సంభాషిస్తున్నారు.

తపాలా సేవలు ఆదర్శనీయం..



కొన్ని దశాబ్దాల పాటు తపాలా సేవలు అందరికి అందుబాటులో ఉన్నాయి. అందరి క్షేమ సమాచారం మోసి, ప్రేమానురాగాలు పంచి వారధిగా నిలి చిన తపాలా సేవలు ఆదర్శనీ యం. లెటర్లకు ఆదరణ లేకపోయిన సాంకేతిక పరిజ్ఞానంతో పాటుగా మారుతూ అత్యుత్తమ సేవలు అందిస్తోంది. – కొత్త సత్యనారాయణ, వ్యాపారి, పెద్దవంగర

దోషులను కఠినంగా శిక్షించాలి

గార్ల: ఆదివాసీ బిడ్డ గుమ్మడి మహేష్ హత్యకు కారకులైన దోషులను కఠినంగా శిక్షించాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ పోలీసులను ఆదేశించారు. శనివారం మండలంలోని సీతంపేటలో నెల క్రితం హత్యకు గురైన మహేష్ కుటుంబాన్ని ఆయన పరామర్శించి హత్యకు సంబంధించిన వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారా, లేదా డీఎస్పీ తిరుపతిరావును అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ, ఎస్టీ కేసు నమోదైతే మహేష్ కుటుంబానికి ప్రభుత్వం నుంచి వచ్చే రూ.8 లక్షలు ఇంత వరకు ఎందుకు ఇప్పించలేదని పోలీసులను ప్రశ్నించారు. వెంటనే జిల్లా కలెక్టర్‌కు ఫోన్ చేసి మహేష్ హత్యకు సంబంధించిన వివరాలు తెలుపగా మావద్దకు ఇంకా రాలేదని కలెక్టర్ సమాధానం ఇచ్చారు. పోలీసులు హత్య కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు తెలుస్తోందన్నారు. మహేష్ హత్య కేసును పోలీసులు తప్పుదోవ పట్టించినట్లు మహేష్ కుటుంబ సభ్యులు హుస్సేన్‌నాయక్‌కు రోదిస్తూ వివరించారు. హత్యకేసులో ప్రధాన నిందితుడైన వీరభద్రం పేరును పోలీసులు తొలగించా రన్నారు. ఆయన వెంట బీజేపీ రాష్ట్ర నాయకుడు గోదాల అభిలాష్‌రెడ్డి, ఆర్ విమల్‌కుమార్ జైన్, మాజీ ఎంపీటీసీ జి నాగమణి, వీర్యానాయక్, మోహన్‌రెడ్డి, కొనకంచి రామకృష్ణ, జి వీర్యానాయక్, ఈసం వెంకన్న, దేవా, డీఎస్పీ తిరుపతిరావు,



గార్ల: మహేష్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న హుస్సేన్‌నాయక్

సీఐ రవికుమార్, ఎస్సై జీనత్‌కుమార్ ఉన్నారు.

భగవంతుడి అనుగ్రహం కలగాలి

మహబూబాబాద్ రూరల్ : శివుడి ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదని, భగవంతుడి అనుగ్రహం కోసం పరితపించాలని జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. అయ్యప్ప దీక్ష స్వీకరించిన స్వాముల బిక్ష జిల్లా కేంద్రంలోని అయ్యప్ప స్వామివారి దేవాలయంలో నిర్వహించగా జాటోత్ హుస్సేన్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి పూజలు చేశారు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, మున్సిపల్ వార్డు కౌన్సిలర్ ఎడ్ల వేణు, అభిలాష్ రెడ్డి, అశోక్, చెల్పూరి వెంకన్న, రాంబాబు, రమేష్, మోదిన్నాయక్, మోతీలాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీలకు జీవన భృతి ఇవ్వాలి



మహబూబాబాద్ రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు రూ.12 వేల చొప్పున వేతన భృతి ఇవ్వాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) జిల్లా నాయకుడు తుపాకుల వెంకన్న అన్నారు. సంఘం రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాలను మండలంలోని కంబాలపల్లిలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం పిలుపులో భాగంగా ఈ నెల 10 నుంచి 24 వరకు గ్రామాల్లో విస్తృత ప్రచారం, 25 నుంచి 30 వరకు మండల, డివిజన్ కేంద్రాలో ఆందోళన కార్యక్రమాలు, డిసెంబర్ 2న జిల్లా కలెక్టరేట్ మందు ధర్నాలు జయప్రదం చేయాలని కోరారు. ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ కేసముద్రం సంయుక్త మండల కార్యదర్శి పైండ్ల యాకయ్య, పెంటయ్య, కన్నయ్య, నాగేశ్వరరావు, రాజేష్ పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్

కేసముద్రం: రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు. శనివారం మండలంలోని పెనుగొండలో ధన్నసరి సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర అందించేందుకు అందుబాటులో ధాన్యం కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ప్రతీ ఒక్క రైతు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, సొసైటీ చైర్మన్ మర్రి రంగారావు, వైస్ చైర్మన్ అల్లం



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

నాగేశ్వర్‌రావు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, బండారు వెంకన్న, మార్కెట్ డైరెక్టర్ ఎండీ అయూబ్‌ఖాన్, కదిరి సురేందర్, ముదిగిరి సాంబయ్య పాల్గొన్నారు.

గ్రామసభను బహిష్కరించిన గ్రామస్తులు

- ప్రజలు హాజరు.. అధికారులు గైర్హాజర్

కురవి: మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో అత్యవసర గ్రామసభను నిర్వహించేందుకు అధికారులు సభను శనివారం ఏర్పాటు చేశారు. టెంట్, కుర్చీలు, టేబుళ్లపై మంచినీటి బాటిళ్లు అన్ని పెట్టి సభను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. సభలో ఎస్టీ హాస్టల్‌లో పైప్‌లైన్ గురించి, గ్రామ పంచాయతీ పరిధిలోని షాపింగ్ కాంప్లెక్స్ రూముల కిరాయి గురించి చర్చించేందుకు గ్రామసభను ఏర్పాటు చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీ, బీఆర్‌ఎస్, సీపీఐ, ఇతరులు గ్రామసభకు హాజరయ్యారు. మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభం అవుతందని ఏర్పాట్లు చేసిన పంచాయతీ అధికారులు సభకు హాజరుకాకుండా పంచాయతీ కార్యాలయంలోనే ఉన్నారు. గ్రామ సభకు వచ్చిన వివిధ రాజకీయపార్టీలకు చెందిన నాయకులు సభ కోసం నిరీక్షించారు. ఎంతకు అధికారులు రాకపోగా, సభ జరుగుతుందా? లేదా? అనే విషయాన్ని గ్రామస్తులకు తెలియచేయడంలో అధికారులు విఫలమయ్యారు. దీంతో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎన్. రాజేందర్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు ఎర్ర నాగేశ్వర్‌రావు, కామిండ్ల వీరన్న, ఆనందం, చిన్నం గణేష్, బీఆర్‌ఎస్ నాయకులు బాదె నాగయ్య, ఇరుగు వెంకన్న, సీపీఐ గ్రామ కార్యదర్శి రమేష్, గ్రామ సభను బహిష్కరిస్తున్నట్లు తెలిపి వెళ్లిపోయారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మిని వివరణ కోరగా సభను వాయిదా వేయడం జరిగిందని తెలిపారు. గ్రామ స్పెషల్ అధికారి, త హసీల్దార్ సునీల్‌రెడ్డిని వివరణ కోరగా గ్రూపు–3 ప రీక్షల విధులకు వెల్లడం జరిగిందని వారు తెలిపారు.



గ్రామసభలో ఖాళీ కుర్చీలు కనిపిస్తున్న దృశ్యం

శ్మశానవాటిక ఉన్నా..

రోడ్డుపైనే దహన సంస్కారాలు



రోడ్డుపైనే దహన సంస్కారాలు నిర్వహిస్తున్న గ్రామస్తులు

దంతాలపల్లి : మండలం కుమ్మరికుంట్లలో ప్రభుత్వం నిర్మించిన శ్మశానవాటిక ఉన్నప్పటికీ గ్రామస్తుల దహన సంస్కారాలు రోడ్డుపైనే నిర్వహిస్తున్నారు. 2019లో అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో రూ.12 లక్షలతో పంచాయతీరాజ్ శాఖ నిధులతో గ్రామానికి వైకుంఠధామం మంజూరైంది. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి శ్మశానవాటికకు భూదానం చేశాడు. వైకుంఠధామం నిర్మాణానికి సదరు వ్యక్తికి కాంట్రాక్టు ఇచ్చి నిర్మించినప్పటికి సంవత్సరాలు గడిచినా పూర్తిస్థాయిలో బిల్లు రాలేదన్నారు. బిల్లు వచ్చే వరకు శ్మశాన వాటికలో దాహన సంస్కారాలు నిర్వహించవద్దని తెలిపాడు. చేసేదేమిలేక గ్రామస్తులు శ్మశానవాటిక ఎదురుగా ఉన్న రోడ్డుపైనే దాహన సంస్కారాలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ అధికారులు స్పందించి శ్మశానవాటికలో దహన సంస్కారాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

క్లుప్తంగా

వీల్‌చైర్, బియ్యం అందజేత

మహబూబాబాద్ రూరల్ : మండలంలోని లక్ష్మీపురం (బి) లోని నిరుపేద కుటుంబానికి చెందిన కంది చంద్రమ్మకు గంగరబోయిన రఘు ఇన్‌స్టాగామ్ ఆధ్వర్యంలో శనివారం వీల్‌చైర్, 25 కిలోల బియ్యం అందజేశారు. చంద్రమ్మకు జీవనాధారం లేకుండా దిక్కుతోచని స్థితిలో జీవిస్తుండగా ఆమె చిన్న కుమారుడు సుధాకర్ అకాల మృతిచెందగా దీంతో దిక్కుతోచని స్థితిలో ఆమె జీవనం కొనసాగిస్తుంది. ఈ విషయాన్ని అదే గ్రామానికి చెందిన కొంత మంది ఇన్‌స్టాగామ్ రఘుని సంప్రదించి ఆమె పరిస్థితి వివరించగా స్పందించి వీల్‌చైర్, 25 కిలోల బియ్యం అందజేశాడు.

నర్సింహులపేటలో వీల్‌చైర్ బహూకరణ

నర్సింహులపేట : మండల కేంద్రంలోని కూరపాటి రాంబాబు అనే వికలాంగుడికి శనివారం వీల్‌చైర్ బహూకరించారు. పుట్టకతో వికలాంగుడిగా ఉన్న రాంబాబుకు ఎన్‌ఆర్ఐ సూర్య తమన్న సహకారంతో కురవికి చెందిన యూట్యూబర్ రఘు వీల్‌చైర్ అందచేశారు. యాకన్న, కార్తీక్, దయాకర్, వీరన్న పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్‌కు చేయూత



మరిపెడ రూరల్: చేయి చేయి కలిపి గ్రామస్తులంతా కలిసి ప్రమాదానికి గురైన ఓ ఆటోడ్రైవర్‌కు బాసటగా నిలిచారు. గ్రామస్తులు అందరూ కలిసి రూ.41 వేలు ఆర్థిక సాయం అందించి ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడారు. మండలంలోని తాళ్లఊకల్‌కు చెందిన ఆటోడ్రైవర్ అనంతుల సంపత్ ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో ఇటీవల ఆటో రోడ్డు ప్రమాదానికి గురికాగా సంపత్‌కు తీవ్ర గాయాలయ్యాయి. చేతిలో చిల్లిగవ్వలేక వైద్యం అందక సంపత్ తల్లడిల్లిపోయాడు. దీనస్థితిని గమనించిన తోటి గ్రామస్తులు విరాలు సేకరించి తాళ్లఊకల్ ట్రస్ట్ ద్వారా చికిత్స నిమిత్తం బాధితుడికి రూ.41 వేలు శనివారం అందజేశారు.

ఆర్థిక సాయం

కురవి : మండలంలోని రాజోలు శివారు హర్య తండాకు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన బానోత్ చంద్యా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. డోర్నకల్ విజయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మాలోత్ రామారావు శనివారం ఆ కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సాయంను చెక్కు రూపంలో అందజేశాడు. రామారావు మాట్లాడుతూ పేదలకు సాయం చేయడంలో ఆనందం ఉందని తెలిపారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

గూడూరు: విద్యార్థుల సామర్థ్యాల పెంచి జాతీయ వ్యాప్తంగా నిర్వహించే నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే (నాస్) పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఏఎంఓ ఆజాద్ అన్నారు. మండల కేంద్రంలోని చెంద్రుగూడెం యూపీఎస్‌ను శనివారం ఆయన తనిఖీ చేశారు. 3వ తరగతి విద్యార్థుల శక్తి సామర్థ్యాలను పరీక్షించారు. హెచ్‌ఎం పగడయ్య, రాజ్యలక్ష్మి ఉన్నారు.

దుప్పట్ల పంపిణీ



కేసముద్రం : కేసముద్రం విలేజ్‌లో లయన్స్‌క్లబ్ కో ఆర్డినేటర్ రేవూరి రమణారెడ్డి సహకారంతో 30 మంది పేదలకు శనివారం దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ చిర్ర యాకాంతంగౌడ్, క్లబ్ సెక్రెటరీ రావుల నవీన్‌రెడ్డి, యర్రం శ్రీరాములు, లక్కాకుల సత్యనారాయణ, బెజ్జం ప్రేమ్‌కుమార్, మారం సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చాలి



బయ్యారం: ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలను అమలు చేయాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని కోయగూడెంలో శనివారం నిర్వహించిన ఆ సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరు గ్యారంటీలను 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి ఏడాది గడిచినా అమలు చేయకపోవటం సరైందికాదన్నారు. భిక్షం, మురళి, నారాయణ, హోళి, రమేష్, వెంకన్న పాల్గొన్నారు.

పెసా సభ ద్వారా ఎంపిక

గంగారం : పెసా సభ ద్వారా పనులను ఎంపిక చేసినట్లు గ్రామ ప్రజలు తెలిపారు. మండలంలోని తిరుమలగండి, పుట్టలభూపతి గ్రామ పంచాయతీ సీఎం గిరి వికాస బోర్లు, సీసీ రోడ్లు, సైడ్ డ్రెయినేజీలు మంజూరు కాగా ఆయా గ్రామాల్లో వేర్వేరుగా గ్రామసభలను ఏర్పాటు చేసిన పనులను ఎంపికచేశారు. పంచాయతీ కార్యదర్శి గోపిచంద్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

'వేడుకలకు సంఘాలను ఆహ్వానించలేదు'

మహబూబాబాద్ అర్బన్ : బిర్సా ముండా జయంతి అధికార వేడుకలకు గిరిజన సంఘాలను ఆహ్వానించకపోవడం దారుణమని గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుగులోతు కిషన్ నాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోతు భీమా నాయక్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో గిరిజన సంఘాల నాయకులు నిరసన చేశారు.

రావిగూడెంలో పశువైద్య శిబిరం

డోర్నకల్: మండలంలోని రావిగూడెంలో శనివారం పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పశువుల్లో గర్భకోశ వ్యాధులకు చికిత్స చేస్తూ దూడలకు పలు రకాల పరీక్షలు నిర్వహించారు. ముల్కలపల్లి పశువైద్యురాలు డాక్టర్ కార్తీక మాట్లాడారు.

బియ్యం కాజేసిన మిల్లులను వేలం వేయాలి

కురవి: వేలాది టన్నుల బియ్యం కాజేసి కోట్ల రూపాయలు దండుకున్న రైస్ మిల్లులను వేలం వేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో పార్టీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో లేవి పెట్టడానికి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసి రైలుమిల్లులకు అందజేయగా బియ్యంను ప్రభుత్వానికి అందివ్వలేదని తెలిపారు. రైస్ మిల్లులపై తూతూమంత్రంగా తనిఖీలు చేసిన అధికారులు రికవరీ చేయడంలో విఫలం అవుతున్నారని తెలిపారు.

గ్లైపోసేట్ గడ్డి మందును నిషేధించాలి

మహబూబాబాద్ రూరల్ : మనుషుల ప్రాణాలను, భూసారాన్ని హరించివేస్తున్న గ్లైపోసేట్ గడ్డి మందును నిషేధించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి విజ యనిర్మలకు శనివారం ఆయన వినతిపత్రం అందజేశారు. కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించి గ్లైపోసేట్‌ను నిషేధించి ప్రజల ప్రాణాలను, భూసారాన్ని, పర్యావరణ సమతుల్యతను కాపాడాలని డిమాండ్ చేశారు.

సెల్‌ఫోన్ల అప్పగింత

డోర్నకల్: స్థానిక పోలీస్ స్టేషన్‌లో శనివారం గతంలో సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న నలుగురికి వారి ఫోన్లను సీఐ బి.రాజేశ్ గుర్తించి అప్పగించారు. డోర్నకల్‌కు చెందిన ఎండీ అబ్దుల్ కరీం, సీహెచ్.యాకూబ్, భూక్య కిరణ్, కె.ప్రేమ్‌కుమార్ గతంలో తమ ఫోన్లు పోగొట్టుకోగా తనతో పాటు కానిస్టేబుల్ శ్రవణ్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఫోన్లను గుర్తించి బాధితులకు అప్పగించినట్లు తెలిపారు.

ఘనంగా హిందీ భాషా దినోత్సవం

దంతాలపల్లి : మండలంలోని దాట్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో హిందీ భాషా దినోత్సవాన్ని శనివారం ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలో హిందీ భాషపై వ్యాసరచన, చిత్రలేఖనం, హిందీ బాషలో మాట్లాడం వంటి పోటీలు నిర్వహించారు. హెచ్‌ఎం కృష్ణయ్య విద్యార్థులకు బహుమతులు అందించారు.

కారుడ్రైవర్‌పై కోతుల దాడి

గూడూరు : గూడూరు మీదుగా మహబూబాబాద్ వైపు దామరవంచ సమీప జాతీయ రహదారి దట్టమైన అడవిలో కారు డ్రైవర్‌పై కోతులు దాడికి పాల్పడిన సంఘటన శనివారం జరిగింది. దామరవంచ సమీప ఎన్‌హెచ్‌పై వెళ్తున్న ఓ కారుకు కోతి అడ్డుగా వచ్చి కింద పడి చనిపోవడంతో డ్రైవర్ ఆపకుండా వెళ్లిపోయాడు. అదే సమయంలో కారు వెనకాలే వస్తున్న మరో కారుడ్రైవర్ ఆ దృశ్యాన్ని గుర్తించి కారు నిలిపి మానవతా దృక్పథంతో కోతిని పక్కన పడేసే ప్రయత్నం చేయడంతో అతనిపై కోతులు ఒక్కసారిగా వచ్చి దాడికి పాల్పడ్డాయి.

మహాసభలకు తరలివెళ్లిన సీపీఎం నాయకులు

మరిపెడ రూరల్: డోర్నకల్‌లో తలపెట్టిన సీపీఎం జిల్లా మూడో మహాసభలకు శనివారం మండలంలోని పలు గ్రామాల నుంచి సీపీఎం నాయకులు తరలివెళ్లారు. తరలిన వారిలో సీపీఎం మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, నాయకులు బాణాల రాజన్న, జిన్నా లచ్చయ్య, బోడపట్ల రాజశేఖర్, రమేశ్, వీరన్న, మమత, వెంకన్న ఉన్నారు.

కిటీకీలకు జాలీల ఏర్పాటు

కురవి: మండల కేంద్రంలోని గ్రంథాలయం, సైన్స్ గదుల కిటీకీలకు డాక్టర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ షేక్‌జానీ ఆధ్వర్యంలో జాలీలను ఏర్పాటు చేశారు. శనివారం షేక్ జానీ మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా వీటిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

బయ్యారం: ఏకలవ్య పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్‌నాయక్ అన్నారు. మండలంలోని నామాలపాడు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌ను శనివారం ఆయన సందర్శించారు.

ఎన్యుమరేటర్ల పారితోషికంపై స్పష్టతనివ్వాలి

తొర్రూరు: ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా సమగ్ర కుటుంబ సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్లకు పారితోషికంపై ప్రభుత్వం స్పష్టతనివ్వాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు కొరివి సుధాకరాచారి కోరారు. శనివారం డివిజన్ కేంద్రంలో ఎస్టీయూ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సర్వేలో ఒత్తిడి పెరిగిన నేపథ్యంలో గడువు పొడిగించాలన్నారు.

ఎన్యుమరేటర్లకు తప్పని సర్వే కష్టాలు

తొర్రూరు: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొంటున్న ఎన్యురేటర్లు కష్టాలు ఎదుర్కొంటున్నారు. పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ఎన్యుమరేటర్లు సర్వేకు వెళ్లగా ఇళ్లకు తాళాలు వేసి ఉండగా చేసేదేమి లేక వెనుదిరుగుతున్నారు. మరికొందరు భూమి, ఆస్తి వివరాలు చెప్పడానికి వెనుకాడుతున్నారు.

యంత్రంతోనే ఎరువులను విక్రయించాలి

నెల్లికుదురు: రైతులకు విక్రయించే ఎరువులను పీఓఎస్ యంత్రం ద్వారానే విక్రయించాలని ఏడీఏ శ్రీనివాస్ షాపు యజమానులకు సూచించారు. మండల కేంద్రంలో శనివారం ఎరువుల షాపులను ఆయన తనిఖీ చేసి రిజిస్టర్లను పరిశీలించారు.

విశ్వబ్రాహ్మణులుగా గుర్తించాలి

నెల్లికుదురు : చేతి వృత్తులవారిని విశ్వబ్రాహ్మణులుగా కుల గణనలో బీసీ 'బీ'గా గుర్తించాలని విశ్వబ్రాహ్మణ సంఘం మండల నాయకుడు పత్తిపాక తిరుపతాచారి ప్రభుత్వాన్ని కోరారు. కమ్మరి, వడ్రంగి, ఇత్తడి, శిల్పి, కంసాలి చేతివృత్తుల వారిని బీసీ 'బీ'గా కుల గణనలో చేర్చి ప్రయోజనాలు పొందే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.

కనులపండువగా జ్వాలాతోరణం వేడుకలు

గూడూరు : స్థానిక సనాతన శివాలయంలో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని శుక్రవారం అర్ధరాత్రి జ్వాలాతోరణ వేడుకలను కనుల పండువగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీ పోరిక బలరాంనాయక్ చేతుల మీదుగా ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ ఏపూరు రవీందర్‌రెడ్డి జ్వాలాతోరణం వెలిగించారు. పార్వతీపరమేశ్వరుల ఉత్సవ విగ్రహాలను పల్లకిలో భక్తులు తీసుకురాగా, జ్వాలాతోరణం వెలిగించగానే శివనామ స్మరణతో భక్తులు ప్రదక్షిణలు చేసి భక్తిని చాటుకున్నారు.

డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

మహబూబాబాద్ అర్బన్: ప్రైవేట్ కార్లు, ఇతర వాహనాలను డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని టీఆర్‌సీపీటీయూ క్యాబ్ ప్రొటెక్ట్ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని కురవి రోడ్డులో శనివారం యూనియన్ 4వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కారు డ్రైవర్లు జెండా ఆవిష్కరించి నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వ శా ఖ లో తమకు అవకాశం కల్పించి ఉపాధి చూపాలన్నారు.

నెల్లికుదురు : కారు డ్రైవర్లు అందరూ యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర క్యాబ్ ప్రాజెక్ట్ ట్రేడ్ యూనియన్ మండల అధ్యక్షుడు సుదగాని ఉపేందర్ పిలుపునిచ్చారు. ట్రేడ్ యూనియన్ నాల్గో వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.

సన్మానం

గార్ల: పదోన్నతులు పొందిన స్టాఫ్ హెడ్‌నర్సులు మెర్సీ, రాణిలను శనివారం స్థానిక సీహెచ్‌సీలో వైద్యులు, వైద్యసిబ్బంది శాలువాలతో ఘనంగా సత్కరించారు. డాక్టర్లు హనుమంతరావు, రాజ్‌కుమార్ జాదవ్, అన్నపూర్ణరెడ్డి, పాల్గొన్నారు.

ఫీజుల దోపిడీని అరికట్టాలి

మహబూబాబాద్ అర్బన్: జిల్లాలోని ప్రైవేట్ కార్పొరేట్ ఆస్పత్రుల్లో పేద, మధ్యతరగతి ప్రజల నుంచి విచ్చలవిడిగా ఫీజుల దోపిడీని ఆరికట్టాలని పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల రంగయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ సెంటర్‌లో పీవైఎల్ జిల్లా నాయకులు వైద్యరంగ సమస్యలపై వాల్‌పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వైద్య విధానంలో ప్రజానీకానికి అందించాల్సిన సువలు అందించడం లేదన్నారు.

ఎస్సీ, ఎస్టీ భూములను కాపాడాలి

గూడూరు: జిల్లా కేంద్రంలో ఆక్రమణకు గురవుతున్న ఎస్సీ, ఎస్టీల భూములను కాపాడాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కత్తి వెంకన్న కోరారు. మండలంలోని మచ్చర్ల శివారు తార్యతండాలోని ఎస్టీ కమిషన్ జాతీయ సభ్యుడు జాటోతు హుస్సేన్ నాయక్ గృహంలో శనివారం వినతిపత్రం అందించారు. జిల్లా పాత కలెక్టర్ కార్యాలయం పక్కన గల సర్వే నంబర్ 263 లోని కత్తి వెంకన్న, ఎల్లమ్మ పేరుపై ఉన్న పట్టా భూమిని కొందరు జిల్లా భూ ఆక్రమణ దారులు తప్పుడు పట్టాలు, సర్టిఫికెట్‌లు సృష్టించి ఇబ్బందులు పెడుతూ కులం పేరుతో దూషిస్తున్నారని తెలిపారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఫలితం లేదన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

డోర్నకల్/కేసముద్రం: ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక సీఐలు బి.రాజేష్, సర్వయ్య కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇళ్లకు తాళాలు వేసి వ్యవసాయ పనులకు, దూరప్రాంతాలకు వెళ్లే వారు కొంతమంది ఇంట్లో బీరువా తాళాలు, ఇంటి బయట వేసిన తాళాలకు సంబంధించిన తాళం చెవులను నిర్లక్ష్యంగా సమీపంలో పదిలి వెళ్తున్నారన్నారు. దీంతో చోరీలు జరుగుతున్నాయని తెలిపారు.

ఎస్పా భారత్ తెలంగాణ కోశాధికారి వెంకటరమణ

మరిపెడ రూరల్: ఆక్యుపెంచర్ సైన్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ (ఎస్పా) భారత్ తెలంగాణ రాష్ట్ర కోశాధికారిగా మండలంలోని ఎల్లంపేటకు చెందిన ఆర్‌ఎంపీ వైద్యుడు బోనగిరి వెంకటరమణ నియమితులయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడలో ఇటీవల నిర్వహించిన వరల్డ్ ఆక్యుపెంచర్ డే ఉత్సవాల్లో భాగంగా ఎస్పా భారత్ జా తీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మాకాల సత్యనారాయణ చేతుల మీదుగా ఈ నియామక పత్రాన్ని అందజేశారు.

గ్రూప్–3 పరీక్షలకు పకడ్బందీ భద్రత

తొర్రూరు: గ్రూప్–3 పరీక్షలకు పకడ్బందీగా భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు తొర్రూరు డీఎస్పీ కృష్ణకిషోర్ తెలిపారు. డివిజన్ కేంద్రంలోని పలు పరీక్షా కేంద్రాలను శనివారం ఆయన పరిశీలించారు. కేంద్రాల నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తామన్నారు. బయోమెట్రిక్ పద్ధతిలో పూర్తి పారదర్శకంగా పరీక్షలు జరుగుతాయన్నారు. అభ్యర్థులు రెండు గంటల ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. తొర్రూరులో 8 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసామని, 3364 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారన్నారు. ఆయన వెంట సీఐ జగదీష్, ఎస్సై ఉపేందర్‌లు ఉన్నారు.



పరీక్ష కేంద్రం నిర్వాహకులతో మాట్లాడుతున్న డీఎస్పీ కృష్ణకిశోర్

భూపోరాట పేదలకు సహకరించాలి

మహబూబాబాద్ అర్బన్: సీపీఐ మద్దతుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో భూపోరాట పేదలకు సహకరించాలని సీపీఐ మున్సిపల్ ఫ్లోలీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని భూపోరాట కేంద్రాలను సీపీఐ నాయకులు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా అజయ్‌సారథిరెడ్డి మాట్లాడుతూ నీరు నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని, అక్రమంగా భూకబ్జా చేసిన వేలాది ఎకరాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఇంటి స్థ లాలు లేని పేదలకు అందించాలన్నారు. కుమార్, నవీన్, శ్రావన్, చిరంజీవి, మల్లయ్య, రమేష్, సత్యం, వికాస్, విజయ్, శ్రీనివాస్, బాలాజీ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అజయ్‌సారథిరెడ్డి

విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి

మహబూబాబాద్: విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. స్థానిక జిల్లా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్మన్ హాజరై మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతశిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, సంస్థ కార్యదర్శి టి.శ్రీలత పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి